www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 19 డిసెంబర్ 2023
5
తూర్పుగోదావరి

క్యాన్సర్ బాధితురాలికి 'మానవత' చేయూత

ప్రజాశక్తి - గోపాలపురం

క్యాన్సర్ బాధితురాలికి మానవతా స్వచ్ఛంద సంస్థ చేయూతనందించిందని సంస్థ మండల అధ్యక్షులు ముప్పన కృపావరప్రసాద్‌రెడ్డి తెలిపారు. బి.మరియమ్మ అనే వృద్ధురాలు గోకవరంలో తన సోదరి వద్ద ఉండేది. క్యాన్సర్ రావడంతో మానసికంగా కుంగిపోయింది. గోపాలపురంలో తన బంధువుల వద్దకు వచ్చింది. వారూ నిరుపేదలు కావడంతో వైద్యం అందించడం కష్టంగా మారింది. విషయం మానవత దృష్టికి రావడంతో ప్రసాద్‌రెడ్డి, మానవత కన్వీనర్ బలుసు సత్యనారాయణ ఆమెను దేవరపల్లిలోని జై కిసాన్ వృద్ధాశ్రమంలో ఆమెను చేర్పించారు. అధ్యక్షులు ముప్పన కృపావరప్రసాద్, మండల కో-చైర్మన్ నెల్లి చంద్రశేఖర్ మానవత సంస్థ తరుపున రూ.3వేలు ఆశ్రమ నిర్వాహకులు డి.భీమరాజుకు అందించారు. దేవరపల్లి మండల మానవత సభ్యులు బలుసు సత్యనారాయణ మరియమ్మకు వైద్య సేవలు, దుస్తులు అందిస్తానని తెలిపారు.

హామీలు అమలు చేసేవరకూ...
సమ్మె విరమించేది లేదు

- ప్రభుత్వం బెదిరింపులు మానుకోవాలి
- రాజమహేంద్రవరంలో నిరసన ర్యాలీ
- సబ్‌కలెక్టర్, ఆర్‌డిఒ కార్యాలయాల వద్ద బైటాయింపు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి, కొవ్వూరు రూరల్

సమస్యలు పరిష్కరించే వరకు, హామీలు అమలు చేసే వరకూ సమ్మెను విరమించేది లేదని అంగన్‌వాడీలు స్పష్టం చేశారు. అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె సోమవారం నాటికి 7వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయం, కొవ్వూరులో ఆర్‌డిఒ కార్యాలయాల వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. రాజమహేంద్రవరంలో హైటెక్ బస్టాండ్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద బైటాయించారు. సమస్యలు పరిష్కరించాలని, హామీలు అమలు చేయాలని, పని ఒత్తిడి తగ్గించాలని, యాప్‌లు రద్దు చేయాలని, కనీస వేతనం అమలు చేయాలని, అధికారులు, రాజకీయ నాయకుల వేధింపులు ఆపాలని నినదించారు.

ఈ ధర్నాలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.బేబిరాణి మాట్లాడారు. తెలంగాణ కంటే అదనంగా జీతాలు చెల్లిస్తానని జగన్ ఇచ్చిన హామీ నెరవేర్చాలన్నారు. ప్రభుత్వ ఉన్నత అధికారులు ఆర్థిక డిమాండ్లు తప్ప అన్నీ పరిష్కరిస్తామనడంలో అర్థం లేదన్నారు. ఏడు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వ వైఖరిలో మార్పు లేకపోవడం శోచనీయమన్నారు. తెలంగాణలో ఏర్పడిన నూతన ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లకు రూ.18వేలు, ఆయాలకు రూ.13,500 వేతనం పెంచిందన్నారు. ఆంధ్రలో మాత్రం నాలుగున్నర ఏళ్లుగా అధిక ధరలతో సతమతమవుతున్నా అంగన్‌వాడీలకు కనీస వేతనాలు చెల్లించట్లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి అంగన్‌వాడీలందరూ సిద్ధపడాలన్నారు. సెంటర్ అద్దెలు సైతం చెల్లించకుండా తాత్సారం చేస్తుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2018లో అంగన్‌వాడీలకు చెల్లించే కేంద్ర వాటాలో వేయి రూపాయలు పెంచుతామని ప్రకటించి ఆరేళ్ళు గడిచినా ఒక్క రూపాయి కూడా నేటికీ పెంచలేదన్నారు. పైపెచ్చు ఐసిడిఎస్ బడ్జెట్‌ను కుదించిందన్నారు. తక్షణం అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఖరి మారకపోతే మిలిటెంట్ పోరాటాలకు సిద్ధపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ధర్నాకు సిపిఎం నగర కార్యదర్శి బి.పవన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.ఎస్.మూర్తి, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇ.భాస్కర్, ఎస్.రాజా, ఉపాధ్యక్షులు వి.రాంబాబు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు బి.మార్తమ్మ, అన్నపూర్ణ, భాగ్యలక్ష్మి, సునీత, శారద, మాలతి, సుబ్బలక్ష్మి, ఎం.మూర్తి, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరు ఆర్‌డిఒ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్.మాణిక్యం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.సుందర్ బాబు మాట్లాడారు. ఎన్నికల ముందు అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించి వేతనాలు, ప్రమోషన్లు కల్పించాలన్నారు. ఫేస్ రికగ్నైజేషన్ యాప్ రద్దు చేయాలని, కారుణ్యనియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా నాయకులు జువ్వల రాంబాబు, ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ నాయకులు పెనుమాక జయరాజు, దళిత బహుజన రాష్ట్ర నాయకులు చోళ్ల రాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వల్లేపల్లి నరసింహమూర్తి, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు కె.భాస్కర్, జిల్లా కార్యదర్శి ఎస్.రాజా, సిపిఎం నాయకులు దగ్గు రాధాకృష్ణ, ఇఫ్టూ నాయకులు గ్రీష్మ కుమార్, పిఒడబ్ల్యు నాయకులు మల్లిక తదితరులు మద్దతు తెలిపారు. అంగన్‌వాడీ నాయకులు ఆర్.జ్యోతి, కె.భాస్కరం, వి.శ్రీదేవి, వీర దుర్గాభవాని, బి.పద్మజ టిపి.లక్ష్మీరామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద బైఠాయించిన అంగన్‌వాడీలు

రాజమహేంద్రవరంలో నిరసన ప్రదర్శన

కొవ్వూరు ఆర్‌డిఒ కార్యాలయం వద్ద...

వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ తదితరులు

ఆరోగ్యశ్రీ పరిమితి రూ.25 లక్షలకు పెంపు

కలెక్టర్ మాధవీలత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పరిమితిని ప్రభుత్వం రూ.5లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచిందని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. కలెక్టరేట్‌లో సోమవారం మెగా ఆరోగ్యశ్రీ అవగాహన జిల్లా స్థాయి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రజల్లో ఆరోగ్యశ్రీపై మరింత అవగాహన కల్పించే ఉద్దేశంతో నూతనంగా కార్డుల పంపిణీ, కర పత్రాలు అందిస్తామన్నారు. అందరికీ మెరుగైన వైద్య సేవలు, ఆరోగ్య భద్రత పెంచే విధంగా ముఖ్యమంత్రి ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని పెంచారన్నారు. ఈ పథకంపై ప్రజలకు ఎటువంటి సందేహాలు రాకుండా అవగాహన కల్పించే ఉద్దేశంతో ఇంటింటా ప్రచారం చేస్తామన్నారు. వార్షిక ఆదాయం రూ.5 లక్షల పొందుతున్న మధ్యతరహా కుటుంబాలకూ ఈ పథకం వర్తిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ వారి మొబైల్‌లో దిశా యాప్, ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. సంబంధిత యాప్‌లో కుటుంబ సభ్యులకు సంబంధించిన వైద్యంపై సమగ్ర సమాచారం అందుబాటులో ఉంటుందన్నారు. వైసిపి అధికారంలోకొచ్చినప్పుడు 1,057 రకాలకు మాత్రమే వైద్య సేవలు అందిస్తే నేడు వాటిని 3,257 రకాల రోగాలకు వైద్యం అందిస్తుందన్నారు. గతంలో కేవలం 750 ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులు ఉంటే నేడు 2,513 నెట్ వర్క్ ఆసుపత్రులు అందుబాటులోకి వచ్చాయన్నారు.

ఎస్పి పి.జగదీష్ మాట్లాడుతూ దిశా యాప్‌ను డౌన్లోడ్ చేసిన క్రమంలోనే వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయం చేస్తూ, ఆరోగ్యశ్రీ యాప్‌నూ డౌన్‌లోడ్ చేయిస్తామన్నారు. ఆ మేరకు పోలీస్ సిబ్బందికి సూచనలు జారీ చేస్తామన్నారు. డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీను మరింత అప్‌గ్రేడ్ చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.దినేష్ కుమార్, డిఎంహెచ్ఒ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

చాగల్లు : తాడేపల్లి నుంచి ముఖ్యమంత్రి జగన్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మండలంలోని పిహెచ్‌సి అధికారులు, సిబ్బంది ఎంపిడిఒ కార్యాలయంలో, సచివాలయాల వద్ద పాల్గొన్నారు. డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకాన్ని సిఎం జగన్ సోమవారం ప్రారంభించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ అందరికీ కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు జారీ చేస్తారన్నారు. కొత్తవారికీ ఆరోగ్యశ్రీ కార్డులను ఇస్తారన్నారు. ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్ చేసి కార్యక్రమం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఉండ్రాజవరం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకం ను సోమవారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కొత్త ఫీచర్లతో లాంఛనంగా ప్రారంభించాని పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్ఎస్ఎస్‌వి.ప్రసాద్ తెలిపారు. ప్రారంభం కార్యక్రమాన్ని పాలంగి పంచాయతీ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించిన అనంతరం ఆయన సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వి నాగమణి, ఎంపిహెచ్ఎ ఎం.కాపానాగరాజు, పద్మ, ఆశాలు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఫీల్డ్ అసిస్టెంట్లు

ఉద్యోగ భద్రత కోసం
ఫీల్డ్ అసిస్టెంట్ల ధర్నా

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

తమకు ఉద్యోగ భద్రత కల్పించాలంటూ ఫీల్డ్ అసిస్టెంట్లు సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. వివిధ మండలాలకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ధర్నాను ఉద్దేశించి ఎపి ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎఎన్‌వి.మహేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ఎస్.మూర్తి మాట్లాడారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. మ్యాన్‌డేట్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలన్నారు. తమ డిమాండ్ల సాధనకోసం పలుమార్లు వివిధ రూపాల్లో విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం స్పందించకపోవడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

చలో కలెక్టరేట్‌కి ఫీల్డ్ అసిస్టెంట్లు పయనం

సీతానగరం : ఉద్యోగ భద్రత కోసం రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు చలో కలెక్టరేట్‌కు మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు సోమవారం పయనమ్యారు. ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కోడెల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో జెసికి వినతిపత్రం అందజేశారు. ప్రకాష్ మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, అందరికి ఎఫ్‌టిఇ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.మహేష్, ట్రెజరర్ వై.శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి టి.చినబాబు, వెంకట్రావు, కె.సుందరం, జె.వినోద్, శేషు, సత్తిబాబు, బేబి తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత జిల్లాగా చేద్దాం : కలెక్టర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిల్లాను మాదకద్రవ్యాలు వినియోగ రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో సంబంధిత శాఖ అధికారులు కృషి చేయాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ స్పందన హాల్లో కలెక్టర్ మాధవీలత, ఎస్పి పి.జగదీష్ అధ్యక్షతన జిల్లా స్థాయి జాతీయ ఔషధ డిమాండ్ తగ్గింపు (ఎన్‌సిఒఆర్‌డీ) కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను వినియోగాన్ని పూర్తి స్థాయిలో అరికట్టడం కోసం సమన్వయ శాఖల అధికారుల సమిష్టిగా కృషి చేయాలన్నారు. సంక్షేమ అధికారులు, పోలీసు అధికారుల సమన్వయంతో వసతిగృహాలు, పాఠశాలల్లో డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రరిణామాల గురించి అవగాహన కల్పించాలన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

జిల్లాలో పెరుగుతున్న మాదకద్రవ్యాల మహమ్మారిని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు ఎస్పితో కలిసి ఈ సమావేశాన్ని నిర్వహించా మన్నారు. మాదక ద్రవ్యాల అమ్మకాలు జరిపే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు వారి ఆస్తులను, వారి బంధువుల ఆస్తులను కూడా జప్తు చేస్తామన్నారు. మాదకద్రవ్యాల నిరోధానికి తరచూ దాడులు నిర్వహించాలన్నారు. మాదక ద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు జిల్లాలోని గోకవరం, బూరుగుపూడి, కొవ్వూరు, రాజానగరం వద్ద చెక్‌పోస్టులు, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు.

డ్రగ్ డిటెక్షన్ సెంటర్, అడిషనల్ ట్రీట్‌మెంట్ ఫెసిలిటీ రెండూ సమర్థవంతంగా పని చేస్తున్నాయని పేర్కొన్నారు. డ్రగ్స్‌కు బానిసైన వారిపై నిరంతర నిఘా ఉంటాయన్నారు. వారి ఆరోగ్య పర్యవేక్షణ బాధ్యతలను కూడా చేపడతారన్నారు. గంజాయి పండించడం, మాదక ద్రవ్యాలు వినియోగించే ప్రాంతాలను గుర్తించి నియంత్రణ పద్ధతులు సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. అవగాహన కార్యక్రమాల సందర్భంగా కళాశాల, హైస్కూల్ యాజమాన్యం విద్యార్థుల ప్రవర్తనా మార్పులు, విద్యా మార్పులు, శారీరక మార్పులను గమనించి డ్రగ్స్ బానిసలను గుర్తించి తల్లిదండ్రులకు, పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఇందులో గోప్యత పాటించాలని కోరారు. జిల్లాలో గంజాయి సాగుపై వ్యవసాయం, అటవీ శాఖ అధికారులు పరవేక్షణ చేయాలన్నారు. ఎన్‌డిపిఎస్ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో వైద్య శాఖ మాదకద్రవ్య వ్యసనం మరియు పునరావాస కేంద్రాల పర్యవేక్షణ చేపట్టాలన్నారు.

ఎస్పి జగదీష్ మాట్లాడుతూ గంజాయి అమ్మకాలు, వినియోగాన్ని నిరోధించడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. పాఠశాలలు, కళాశాలలు, నగర శివారు నివాస ప్రాంతాలు, నదీ తీరాలు, సాధువులు ఉండే ప్రాంతాల్లో, నగరంల ఇప్పటికే గుర్తించిన పలు ప్రాంతాల్లో చిరు వ్యాపారులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవ్యక్తులపై చర్యలు చేపట్టేందుకు పోలీసింగ్‌ను బలోపేతం చేశామన్నారు. జిల్లాలో ఎన్‌డిపిఎస్ చట్టంపై 8 కేసులు నమోదయ్యాయని, ఇందులో 6 కేసులు వాణిజ్యపరంగా, 2 కేసులు వాణిజ్యేతరంగా పరిగణించామన్నారు. ఇప్పటి వరకు 6 వాహనాలు స్వాధీనం చేసుకొని రూ.40,59,325 విలువ చేసే 811.865 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. పరారీలో ఉన్న నలుగురు నిందితులను అరెస్టు చేశామన్నారు. రైల్వే స్టేషన్ పార్శిల్ ఆఫీసుల్లో జిఆర్‌పి, ఆర్‌పిఎఫ్ సమన్వయంతో గంజాయి రవాణాపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జెసి ఎన్.తేజ్ భరత్, మున్సిపల్ కమిషనర్ కె.దినేష్‌కుమార్, ఎస్ఇబి అధికారి పి.సోమశేఖర్, జిల్లా ఫారెస్ట్ అధికారి బి.నాగరాజు, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పి ఎం.రాంబాబు, ఆర్‌టిసి డిఎం షబ్బం, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.



ఘనంగా జాతీయ పెన్షనర్స్ దినోత్సవం

ప్రజాశక్తి -దేవరపల్లి

ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవరపల్లిలో పెన్షనర్స్ దినోత్సవాన్ని పప్పు వెంకటరామరావు అధ్యక్షతన సోమవారం ఘనంగా నిర్వహించారు. పెన్షన్ల కోసం పోరాడిన నకారా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈడుపుగంటి నాగేశ్వరావు, బేబి సరోజినిలను ఘనంగా సన్మానించారు. ముఖ్యఅతిథిగా అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి సూర్య ప్రకాశరావు హాజరయ్యారు. అనంతరం దేవరపల్లి మండల శాఖకు ఎన్నికలు నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా ఈడుపుగంటి నాగేశ్వరరావు, కోశాధికారిగా గద్దె కృష్ణారావు జాయింట్ సెక్రటరీగా వెలిచెర్ల సూర్యనారాయణమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కేశిరాజు సీతారామయ్య, సయ్యద్ అలీ సాహెబ్, వై.సత్యనారాయణ, వీరవల్లి శేషుమణి తదితరులు పాల్గొన్నారు.

శ్రమ మిత్రలకు శిక్షణ తరగతులు

ప్రజాశక్తి- గోకవరం

మండల కేంద్రమైన గోకవరంలోని ఎన్ఆర్ఇజిఎస్ కార్యాలయంలో సోమవారం ఎంపిడిఒ కె.పద్మజ్యోతి ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం శ్రమ మిత్రులకు ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఒ అప్పలరాజు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం సిబ్బంది అమూల్య రత్నరాజు, పి సింహాద్రి, బి జి ఆర్ మోహన్ రావు, రాంప్రసాద్ శ్రమ మిత్రలకు శిక్షణ ఇస్తారన్నారు. మండలంలో మొత్తం 154 మంది శ్రమ మిత్రులు ఉన్నారని, ఈ శిక్షణ తరగతులు ఈ నెల 18నుంచి 21వరకూ జరుగుతాయన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మండలంలో 10,824 జాబ్ కార్డుల నుంచి 16,008 పనులకు హాజరవుతున్నారన్నారు. మొదటి రోజు గోకవరం, కొత్తపల్లి, ఇటికాయలపల్లి, గాదెలపాలెం, గుమ్మళ్ళదొడ్డి, గంగంపాలెం, అచ్చుతాపురం గ్రామపంచాయతీలకు చెందిన 30 మంది శ్రమ మిత్రలకు శిక్షణ ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



సంచార వైద్యం అంటే ఏంటో... అనుకున్నా! వైద్యం కోసం అన్ని చోట్లా తిరగాల్సొస్తుదనుకోలేదు... ఎక్కడా ఏం అందుబాటులో లేవురా!!!

లీజు భూముల్లో చెట్లు నరికివేత

ప్రజాశక్తి- కడియం

లీజుకు తీసుకున్న దేవస్థానం భూముల్లో చెట్లను అక్రమంగా నరికేస్తున్నారు. కడియం మండలంలోని వివిధ గ్రామాల్లో గల దేవాదాయ భూములకు ఇటీవల కాలంలో శిస్తుల రూపేణా అధిక మొత్తంలో ఆదాయం సమకూరింది. కడియం శ్రీ మల్లేశ్వర స్వామివారి ఆలయానికి కడియపులంక గ్రామ శివారు దోసాలమ్మ కాలనీ సమీపంలో సుమారు 17 ఎకరాలు భూములున్నాయి. సర్వే నెంబర్ 353/ 2ఎలో సుమారు 5.5 ఎకరాలు భూమికి గత నెలలో వేలం జరిగింది. గ్రామానికి చెందిన ఒక ప్రముఖ నర్సరీ రైతు రూ.12.50 లక్షలకు వేలాన్ని దక్కించుకున్నారు. ఇదే భూమికి ఇప్పటివరకూ ఇదే గ్రామానికి చెందిన ఒక కౌలు రైతు రూ.1.25 లక్షలు చెల్లించి ఏడాది పాటు లీజుకు తీసుకున్నాడు. కొత్త పాటదారుడు భూమి చదును పేరిట స్థలంలో కొబ్బరి, తాడి చెట్లను తొలగిస్తున్నారు.అంతేకాకుండా గ్రావెల్ రోడ్లు వేస్తున్నారు. దీనిపై కాలనీవాసులు అధికారులకు తెలిపినా ఉదాసీనంగా వ్యవహరించడంపై పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. మూడేళ్ల క్రితం ఇదే గ్రామానికి చెందిన ఒకరైతు వేమగిరి శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానానికి చెందిన వేమగిరి గ్రామంలో గల సర్వే నెంబర్ 275లో గల 5.71 ఎకరాలు భూమిని సుమారు రూ.8 లక్షలకు లీజు దక్కించుకున్నారు. ఈ భూమిలో వివిధ చెట్లు తొలగించడంతో పాటూ సమీపాన గల ఆర్ అండ్ బి రహదారి మార్జిన్‌లోని దశాబ్దాల నాటి వృక్షాలను తొలగించి అమ్మేసుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. వృక్షాల తొలగింపు సమయంలో రోడ్డు మార్జిన్ తవ్వేయడంతో విద్యుత్ స్తంభాలు ఒరిగి ప్రమాదకరంగా దర్శనం ఇస్తున్నాయి. ఈ విధానం ఇలాగే కొనసాగితే రాబోవు రోజుల్లో దేవాలయ భూములు మరిన్ని సమస్యల్లో చిక్కుకుంటాయని, భూములను రక్షించాలని పలువురు కోరుతున్నారు.

దీనిపై కడియం దేవస్థానం ఇఒ వివి.శ్రీనివాసరావు ను వివరణ కోరగా సమస్య తన దృష్టికి వచ్చిందన్నారు. భూములు పరిశీలించామని, భూమిలో వాస్తవ పరిస్థితులు ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.

లీజుకు ఇచ్చిన దేవస్థానం భూముల్లో నరికేసిన తాటి, కొబ్బరి చెట్లు

సమరోత్సాహాన్ని నింపిన యువగళం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర నాయకులు, కార్యకర్తల్లో సమరోత్సాహాన్ని నింపిందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ అన్నారు. యువగళం విజయవంతానికి సహకరించిన వాలంటీర్లకు, కార్యకర్తలకు ఆయన అభినందనలు తలెఇపారు. 3వేల కిలోమీటర్లకు పైగా సాగిన ఈ పాదయాత్రలో ప్రజా సమస్యలను లోకేష్ తెలుసుకున్నారన్నారు. యువగళం పాదయాత్రకు వచ్చిన అపూర్వ స్పందన చూసి ప్రభుత్వం అడుగడుగునా ఆటంకాలు సృష్టించిందన్నారు. అయినా మొక్కవోని దీక్షతో పార్టీ శ్రేణుల ప్రోత్సాహంతో లోకేష్ చూపిన నాయకత్వ పటిమ అందరికి మనోధైర్యాన్ని నింపిందన్నారు. యువగళం ముగింపు సందర్భంగా విజయనగరం జిల్లా పోలపల్లిలో ఏర్పాటు చేస్తున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

క్షేత్ర స్థాయిలో పనిచేయాలి

ప్రజాశక్తి-నల్లజర్ల

టిడిపిని అధికారంలోకి తెచ్చేందుకు ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి మద్దిపాటి వెంకటరాజు అన్నారు. సోమవారం అచ్చన్నపాలెం, అనంత పల్లి, కృష్ణమ్మ గూడెం గ్రామాల్లో టిడిపి గ్రామ సభలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. వైసిపి అక్రమాలను గ్రామ స్థాయిలో ప్రజలకు వివరించాలన్నారు. రానున్న ఎన్నికల్లో గోపాలపురం నియోజవర్గంలో టిడిపి ఘన విజయం సాధిస్తుందన్నారు. కార్యకర్తలు ప్రజా సమస్యలపై సమయాన్ని కేటాయించి సమస్యలకు పరిష్కారం చూపించే విధంగా పనిచేయాలని కోరారు.

అచ్చన్నపాలెంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న మద్దిపాటి

నేరాలు ఘోరాలు

గోదావరిలో గల్లంతైన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

లంకలో పశువులతో గోదావరి నది దాటుతుండగా ఒక వ్యక్తి గల్లంతయి మృతి చెందిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని పేరవరం గ్రామానికి చెందిన గద్దె నాగరాజు (54) తన గేదెలను ప్రతిరోజు వెంటబెట్టుకుని గోదావరి నది దాటి పేరవరం లంకలోనికి వెళ్లి సాయంత్రం తిరిగి వస్తూ ఉంటాడు. ఆదివారం ఎప్పటిలానే తన పశువులతో గోదావరి నది దాటుతుండగా ప్రమాదవశాత్తు మునిగి గల్లంతయ్యాడు. కుటుంబ సభ్యులు స్థానికులు గాలింపు చర్యలు చేపట్టగా నాగరాజు మృతదేహం లభ్యమయ్యింది. నాగరాజు అల్లుడు వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.వి.కిరణ్ కుమార్ తెలిపారు.

చోరీ కేసులో రిమాండ్

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరంలో కేబుల్ వైర్ చోరీ కేసులో పాత నేరస్థుడైన చాలా మహేష్ను అరెస్టు చేసి రిమాండ్కు పంపించామని ఎస్ఐ కె.రామారావు తెలిపారు. నిడదవోలు సిఐ కె.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్ఐ, సిబ్బందితో కలిసి ఉండ్రాజవరం ఆరికె కాలినీలో అతనిని అరెస్టు చేశామన్నారు. అతని నుంచి కాపర్ వైర్లు, రూ.15వేల నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించారన్నారు. నిందితుని తణుకు సబ్ జైలుకు తరలించామన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ కె.రామారావు, సిబ్బంది, కొవ్వూరు డిఎస్పి వర్మ అభినందించారు.

కుష్టు రహిత జిల్లాగా తీర్చి దిద్దాలి : కలెక్టర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

జిల్లాను కుష్టు వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని వివి హాల్లో కలెక్టర్ అధ్యక్షతన జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ జిల్లా స్థాయి కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని వార్డు, గ్రామ సచివాలయాల పరిధిలో ఆశ కార్యకర్త, మగ వాలంటీర్లు, ఆరోగ్య మహిళా కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేసి అనుమానిత చర్మ వ్యాధులు, నరములకు సంబంధించిన కేసులను గుర్తించి వైద్య సాయం అందించాలన్నారు. డిసెంబర్ 27 నుంచి జనవరి 12 వరకు నిర్వహించనున్న కుష్టు వ్యాధి కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్కు ముందస్తు కార్యాచరణ ప్రణాళికను సిద్ధంచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లా లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులందరికీ శిక్షణ ఇచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామన్నారు. జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టిబి అధికారి డాక్టర్ ఎన్.వసుంధర మాట్లాడుతూ వైద్యాధికారులకు, పారా మెడికల్ సిబ్బందికి, కార్యకర్తలకు, వాలంటీర్లకు దీనిపై శిక్షణ ఇస్తామన్నారు. అనంతరం కలెక్టర్, జెసి, ఎస్పి, మున్సిపల్ కమిషనర్ కుష్టు వ్యాధి నిర్మూలనపై నిర్వహించే అవగాహన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు, సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి ఎం.సందీప్, డిపిఒ జె.సత్యనారాయణ, డిపిఆర్ఒ ఐ.కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ మాధవీలత తదితరులు

వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న అధికారులు

ప్రజాశక్తి -గోకవరం

ఎంపిడిఒ కార్యాయంలో సోమవారం ఎంపిడిఒ కె.పద్మజ్యోతి ఆధ్వర్యంలో ఫేజ్-2 జగనన్న ఆరోగ్య సురక్షపై సిఎం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పల్గొన్నారు. వైసిపి సీనియర్ నాయకులు సుంకర వీరాబాబు మాట్లాడారు. ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.25లక్షలకు పెంచారన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నూతన కార్డులను త్వరలోనే పంపిణీ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ దాసరి రమేష్, వైసిపి మండల కన్వీనర్ పాటి రాంబాబు, సుంకర రమణ, ఇఒపిఆర్డి ఎం.రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చట్టం ప్రకారం సెస్ చెల్లించాలి

కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రభుత్వ, ప్రయివేటు భవన నిర్మాణాలు చేపట్టే కాంట్రాక్టర్లకు చెల్లించే బిల్లుల నుంచి చట్ట ప్రకారం 1శాతం సెస్ను వసూలు చేసి, ప్రతి నెలా నిర్మాణ మండలికి ఆ మొత్తం బదిలీ చేయాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ సెస్ చట్టం-1996 కింద ఒక శాతం సెస్ వసూలుపై సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. దీనికి కలెక్టర్ అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రతి ప్రభుత్వ, ప్రయివేటు భవన, ఇతర నిర్మాణాలపై చట్టం ప్రకారం 1శాతం సెస్ చెల్లించాల్సి ఉందన్నారు. కాంట్రాక్టర్ల ద్వారా చేపట్టే ప్రభుత్వ రంగ సంస్థల నిర్మాణాలకు, నిర్మాణ వ్యయంపై 1శాతం సెస్ను ఆయా శాఖలు, ప్రయివేటు నిర్మాణాలపై సెస్ను ప్లాన్ అప్రూవల్ అథారిటీలైన మునిసిపాలిటీలు, గ్రామ పంచాయతీలు ప్లాన్ అప్రూవల్ సమయంలోనే వసూలు చేసి ఆంధ్ర ప్రదేశ్ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు జమ చేయాలన్నారు. ఆ వివరాలను సంక్షేమ బోర్డుకు, కార్మిక శాఖకు నెలవారీ నివేదికను, యాన్యువల్ రిటర్న్లను పంపాలని కోరారు. 2014 నుండి ఇప్పటి వరకు చేపట్టిన నిర్మాణ పనుల వివరములు, వసూలుచేసిన సెస్ మొత్తము, జమచేసిన వివరాలను 10 రోజుల్లోగా నివేదికలు పంపాలన్నారు.

సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్నకలెక్టర్ తదితరులు

సెస్ సేకరణ పురోగతిని పర్యవేక్షించడానికి ఆయా శాఖల జిల్లా అధికారులు వ్యక్తిగత పర్యవేక్షణ బాధ్యతలను చేపట్టాల్సి ఉందన్నారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకత్వం మేరకు అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. పంచాయతీల ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణ పనులకు అనుగుణంగా సెస్ వసూలు, జమలపై రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జెసి తేజ్భరత్, ఎస్పి పి.జగదీష్, మున్సిపల్ కమిషనర్ కె.దినేష్కుమార్, డిఆర్ఒ జి.నరసింహులు, కన్వీనర్ కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ బిఎస్ఎం.వల్లి, జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎ.రాణి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎంపికైన నాయకులతో చందన నాగేశ్వర్ తదితరులు

సమన్వయంతో పనిచేయాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

రానున్న ఎన్నికల్లో వైసిపి విజయానికి అందరూ సమన్వయంతో పనిచేయాలని వైసిపి రూరల్ కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. రాజమహేంద్రవరం రూరల్ అసెంబ్లీ నియోజకవర్గంలో పార్టీ మండల విభాగాల క్రియాశీలక పాలకవర్గాలను సిఎం ఆదేశాల మేరకు ఆయన ప్రకటించారు. ఈ మేరకు రూరల్ కార్యాలయంలో చందన అధ్యక్షతన ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జెసిఎస్ రూరల్ ఇన్ఛార్జి తాటికొండ విష్ణుమూర్తి, కడియం మండల ఇన్ఛార్జి టి.చక్రవర్తి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి.రాజేష్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో తాటికొండ విష్ణుమూర్తిలు వివిధ విభాగాల మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కమిటీ సభ్యుల పేర్లను ప్రకటించి అభినందనలు తెలిపారు. పెనుమాక సునీల్ మండల యువజన విభాగం అధ్యక్షులు, పట్టపగల వెంకటలక్ష్మి మండల మహిళా విభాగం అధ్యక్షులు, పిన్నమరెడ్డి సూర్యచంద్రం మండల రైతు విభాగం అధ్యక్షులుగా, డాక్టర్ తెల్లమేకల సూర్యకష్ణ బిసి సెల్ మండల అధ్యక్షులుగా, సుందరం పల్లి అనీల్ ఎస్సి సెల్ మండల అధ్యక్షునిగా వాడపర్తి వెంకటేష్ ఎస్టి సెల్ మండల అధ్యక్షునిగా, వుల్లింగి నవీన్ కుమార్ ప్రచార విభాగం మండల అధ్యక్షునిగా చేటకాల చంటి పంచాయతీరాజ్ విభాగం మండల అధ్యక్షునిగా, డాక్టర్ దండంగి రామకృష్ణశ్రీనివాస్ సేవాదళ్ మండల అధ్యక్షునిగా, ఏలూరి. నాగబాబు చేనేత విభాగం మండల అధ్యక్షునిగా షేక్ మెహబూబ్ బాజీ మైనార్టీ విభాంగా మండల అధ్యక్షునిగా, నూకతట్టి వీర్రాజు విద్యా విభాగం మండల అధ్యక్షునిగా, చీరా రాజు క్రిష్టియన్, మైనార్టీ విభాగం మండల అధ్యక్షునిగా నియమితులయ్యారు. పార్టీ అప్పగించిన ఈ భాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహించాలని తాటికొండ సూచించారు.

మహారాజశ్రీ కొవ్వూరు 1వ అ॥ జూ॥
సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 83/2022

వాది: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెయిన్ బ్రాంచ్, కొవ్వూరు

ప్రతివాద్లు:
Kantamaneni Mounika and Others

To:
1. Kantamaneni Mounika, D/o. Sudhakar Babu, Door No. 15-7-2, Bapuji Nagar, Kovvur.

పై నెంబరు దావాను వాది మీ వగైరాలపై దావా బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేసి సదరు పై నెంబరు దావాలో దావా సమనులు మీకు కోర్టు ద్వారా మరియు రిజిష్టర్డ్ పోస్టు ద్వారా ఎన్నిసార్లు పంపిననూ మీకు అమలు కానందున పేపరులో ప్రచురణ చేయవలసినదిగా ఆర్డరు వేసివున్నారు. కావున పై నెంబరు దావాలో మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల **మీరు ది. 21-12-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియపరచుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించడమగునని ఇందు మూలంగా మీకు తెలియపర్చడమయినది.

MADDIPATI SRINIVAS, Advocate
Kovvur, Cell: 93466 50165

ఘనంగా తమ్మన్నదొర పుట్టినరోజు

ప్రజాశక్తి- గోకవరం



గోకవరం గ్రామానికి చెందిన దాసరి తమ్మన్న దొర 87వ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. గోకవరం లారీ ఓనర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులుగా, గోకవరం సొసైటీ చైర్మన్గా, టీడీ సినిమాక్స్ ప్రొప్రేటర్గా దాసరి తమ్మన్న దొర విద్యాసంస్థల అధినేతగా, రాజకీయ వేత్తగా ఆయన పలు పదవులు చేపట్టారు. వైస్ ఎంపిపి మడికి మైనర్బాబు దాసరి తమన్న దొర జన్మదిన వేడుకల్లో పాల్గొని పూలమాలలు, సాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

In the Court of the Senior Civil Judge, Pithapuram
I.P. 8/2023

Between:
Ganta Venkata Ramana ...Petitioner
AND
Surisetti Pravan Kumar & Others ...Respondents

Respondent Address:
R-16: Merukuri Lingam, S/o. Trinadh, aged 54 years, D.No. 1-48-24, Markondaraju peta, Tuni.
R-17: Tadi Manga, W/o. Srinivasa Rao, aged 48 years, Finance Business, D.No. 2-61-49, Kantipati vari Garuku, Tuni.
R-20: Veera Naidu, S/o. Ramarao, aged 58 years, Pan Shop, D.No. 1-49-52, Opp. RTC Complex, Yalamanchili.
R-21: Yagi Nani, S/o. Manga Rao, aged 38 years, Finance Business, D.No. 1-68-42, Sivalayam Street, Tuni.
R-22: Papakayala Sri Ramya, W/o. Naveen, aged 23 years, House wife, D>No. 2-64-45, Lingala Colony, Payakarao peta, Anakapalli.
R-25: Papakayala Chakravarthi, S/o. Mohan, aged 35 years, D.No. 1-72-48, Finance Business, Tuni.

పై నెంబరులో గల పిటీషన్లో R16, R17, R20, R21, R22, R25 వరకు రెస్పాండెంట్కు నోటీసులు పోస్టు ద్వారా ఎన్ని పర్యాయములు పంపినను ఉద్దేశపూర్వకంగా తీసుకొనకుండా నిరాకరించుచున్నారు. కావున కోర్టు వారి అనుమతితో ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా సదరు 16, 17, 20, 21, 22, 25 రెస్పాండెంట్లు **ది. 21-12-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 నిమిషములకు** పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల 16, 17, 20, 21, 22, 25 రెస్పాండెంట్లు పరోక్షమున ఈ పిటీషను తీర్మానించబడును.

M.A.L.SARASWATHI
Advocate, Peddauram
CEll: 9989614488

యానాం వార్తలు

ఘనంగా షష్టి వేడుకలు..

ప్రజాశక్తి - యానాం

యానాంలో సుబ్రహ్మణ్యస్వామి షష్టి వేడుకలు ఘనంగా నిర్వహించారు. యానంలో కొలువైన సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి తెల్లవారుజామున నాలుగు గంటలకు సహస్రనామార్చన అనంతరం భక్తులకు దివ్యదర్శనం, తీర్థ మహోత్సవం జరిగింది. తెల్లవారుజాము నుంచి భక్తులు ఆలయం వెలుపల బారులు తీరారు. కనకాలపేట, గణపతి నగర్లో వేంచేసియున్న వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస అశోక్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ధర్మకర్త కవల గణపతి రావు ఆయనను ఘనంగా సత్కరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కవల కోటేశ్వరరావు, కవల తిరుమల నాయుడు, కోన వెంకన్న, కోరుకొండ గంగరాజు, కొప్పిశెట్టి వెంకన్న, బంధన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రక్షా హరికృష్ణకి ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

యానాం మాజీ ఎంఎల్ఎ రక్షా హరికృష్ణ వర్ధంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఫెర్రీ రోడ్లో ఉన్న ఆయన విగ్రహానికి ఇన్ఛార్జ్ ఆర్ఎఒ, టౌన్ ప్లానింగ్ అధికారి నాయక్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రక్షా ఆంజనేయులు, రక్షా శ్రీకాంత్, చెక్కల అరుణ్ కుమార్, కొల్లు ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆన్లైన్ దరఖాస్తుల గడువు పెంపు

ప్రజాశక్తి - యానాం

యానాంలో చదువుతున్న ఎస్సి, ఎస్టి విద్యార్థినీ, విద్యార్థులకు 2023-24కి సంబంధించి ఫ్రెష్, రెన్యూయల్ స్కాలర్షిప్ పొందడానికి ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 31వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు ఆది ద్రావిడ అండ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ అధికారి రేకాడి కృష్ణమూర్తి సోమవారం ఓ ప్రకటలో తెలిపారు. పిఎఫ్ఎంఎస్ ద్వారా స్కాలర్షిప్ అమౌంట్ ట్రాన్స్ఫర్ చేయడానికి విద్యార్థులు తమ బ్యాంక్ అకౌంట్కు సంబంధించిన బ్యాంకులో ఆధార్, ఎన్పిసిఐను ఇకవైసి చేయించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అర్జీలను త్వరగా పరిష్కరించాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

స్పందనలో వచ్చే అర్జీలకు త్వరగా పరిష్కారం చూపాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఎస్పి పి.జగదీష్, మున్సిపల్ కమిషనర్ కె.దినేష్కుమార్, జెసి తేజ్భరత్, డిఆర్ఒ జి.నరసింహులుతో కలిసి ఆమె అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడారు. అర్జీలను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ, రీ ఓపెనింగ్ లేకుండా చూడాలన్నారు. సోమవారం ప్రజల నుంచి 171 అర్జీలను స్వీకరించామన్నారు. ఆన్ లైన్లో 160, ఆఫ్ లైన్లో 11 అర్జీలు ఉన్నాయన్నారు. ఎస్పి జగదీష్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలు సేవిస్తూన్నా, కలిగి ఉన్నా పీడీ యాక్ట్ మేరకు కేసు నమోదు చేస్తామన్నారు. సివిల్ తగాదాలను సామరస్యంగా పరిష్కరించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు వి.స్వామినాయుడు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు ఎం.భానుప్రకాష్రెడ్డి, పి.సువర్ణ, డిఎంహెచ్ఒ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఒ డాక్టర్ ఎం.సనత్ కుమారి, సిపిఒ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్. మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, జెసి, డిఆర్ఒ తదితరులు

మహారాజశ్రీ రాజమహేంద్రవరం
ఏడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి
వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. 185/2023
O.S. 516/2018

బిట్వీన్:
మంగా సుబ్బారావు -పిటీషనరు
మరియు
చిలకపూడి వెంకట సత్య విశ్వేశ్వరరావు
మరియు ఇతరులు -రెస్పాండెట్లు

మూడవ రెస్పాండెంటు:
గుజ్జాట దుర్గాదేవి, W/o. ఏసుబాబు, హిందువు, వయస్సు 40 సం॥లు, డో.నెం. 1-86, పైకొట్టూరు గ్రామం, రామేశ్వరం, పెదపూడి మండలం, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు పిటీషను గ్రంథములో మూడవ రెస్పాండెంటు అయిన మీకు నోటీసులు కోర్టు ద్వారా మరియు రిజిష్టరు పోస్టు ద్వారా పంపించినను నోటీసు తీసుకొనక మీరు కాలయాపన చేయుచున్నారు. కావున ది. 22-12-2023వ తేదీన మీ హాజరు నిమిత్తం పై కోర్టు నందు వాయిదా అయివున్నది. కావున **ది. 22-12-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు పై కోర్టు నందు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

పి.వి.రాఘవరావు
రాజమండ్రి పి.డి.దివాకర్
17-12-2023 అడ్వకేట్స్, రాజమండ్రి

20 నుంచి ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి -మామిడికుదురు

విద్యాశాఖలో సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఈ నెల 20 నుంచి సమ్మె చేపట్టనున్నారు. తమ సమ్మె సహకరించాలని కోరుతూ సోమవారం ఉపాధ్యాయ సంఘాలు, విద్యా శాఖదికారులను కలిసి వినతిపత్రాలు ఇచ్చారు. పలు సమస్యలు పరిస్కారం కోరుతూ ఈ నెల 16 నుంచి 19 వరకూ పెన్ డౌన్ చేపట్టామన్నారు. అయినా తమ సమస్యలు పరిష్కరించకపోవడంతో సమ్మె బాట పట్టినట్టు చెప్పారు. సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వై.మధు, నాసర్ మొహిద, వి.హేమలత, కె.చంద్రావతి, జి.జ్యోతి, బిఎల్.పూర్ణ, కె.కృష్ణాజీ పాల్గొన్నారు.

'రక్షణ' సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - గోపాలపురం

ఆపదలో ఉన్నవారికి సాయం అందిస్తున్న రక్షణ సేవ సమితి చేస్తున్న కృషి అభినందనీయమని రావులపాలేనికి చెందిన ఫిలిప్ ఫెయిత్ మినిస్ట్రీస్ అధినేత రెవరెండ్ ఎస్.జాషువాబెనహర్, కె.జాషువాస్టీవెన్ అన్నారు. గోపాలపురం మండల రక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో 12వ ఐక్య క్రిస్మస్ వేడుకలను గోపాలపురంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా 150 మంది వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు రగ్గులను అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు గల్లా ఎలీషా, కార్యదర్శి తాడేపల్లి ఏసురాజు, కోశాధికారి రాజుపాల్, సహాయ కార్యదర్శి రత్నరాజు, ముఖ్యసలహాదారుడు దాసరి రామారావు, శాలెం రాజారత్నం మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

సహాయక సంఘాల సభ్యులకు ఆటోలు

ప్రజాశక్తి-అమలాపురం

పదిమంది మహిళా లబ్ధిదారులకు రూ.31,16,093 విలువైన పది ఆటోలను సోమవారం కలెక్టర్ అందజేశారు. జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ ఉన్నతి మహిళా శక్తి కార్యక్రమం ద్వారా కలెక్టరేట్లో వీటిని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సాధికారత సామాజిక సమానత్వం పాటించే ప్రక్రియలో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు జీవనోపాధి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం వీటిని పంపిణీ చేస్తోందన్నారు. ఎస్సి, ఎస్టి సబ్ ప్లాన్లో మహిళల జీవనోపాధి కోసం ఆటోలను సబ్సిడీపై అందిస్తున్నట్టు చెప్పారు. డిఆర్డిఎ ఆధ్వర్యంలో అమలాపురం మండలానికి చెందిన అంబేద్కర్ సంఘం సభ్యురాలు జల్లి దమయంతి, అల్లవరం మండలం జ్యోతి గ్రూప్ సభ్యురాలు నాగవరపు వరలక్ష్మి, పి.గన్నవరం మండలానికి చెందిన శాంతి గ్రూపు సభ్యురాలు కె.సత్యవతి, రామచంద్రపురం మండలానికి చెందిన ఝాన్సీ గ్రూపు సభ్యురాలు ఎస్.ప్రశాంతి, మామిడికుదురు మండలానికి చెందిన అక్షర గ్రూప్ సభ్యురాలు కె.సునీతారావు, ఆత్రేయపురం మండలానికి చెందిన భాగ్యలక్ష్మి గ్రూప్ సభ్యురాలు ఎం.వరలక్ష్మి కపిలేశ్వరం మండలానికి చెందిన దేవ దీవెన గ్రూపు సభ్యురాలు బి.పావని, కపిలేశ్వరం మండలానికి చెందిన శ్రీమల్లేశ్వరి గ్రూపు సభ్యురాలు ఆర్.సూర్యక్రాంతి, అయినవిల్లి మండలానికి చెందిన బాబా గ్రూప్ సభ్యురాలు టి.ప్రశాంతి, రావులపాలెం మండలానికి చెందిన థామస్ గ్రూప్ సభ్యురాలు వి.విజయ్ కుమారికి ఈ ఆటోలను అందించారు. ఈ కార్యక్రమంలో పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు, డిఆర్డిఎ పీడీ వి.శివ శంకర్ ప్రసాద్, ఎపిడి ఎంఎం జిలానీ, ఫైనాన్స్ డిపిఎం విజయ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆటోలను అందజేస్తున్న కలెక్టర్, ఎంఎల్ఎ చిట్టిబాబు

పేరు మార్పు

అమలాపురం పట్టణం, గొల్లగూడెం ప్రాంతానికి చెందిన **షేక్ సమీనా కౌసర్,** తండ్రి: ఖాజా అను నేను తెలియజేయునది ఏమనగా, ఇంతవరకు నా పేరును **షేక్ షామీనా కౌసర్,** తండ్రి: ఖాజా గా పిలవబడగా, ఇకపై నా పేరు **షేక్ సమీనా కౌసర్** గా మార్పు చేయడమైనది. కాబట్టి యావన్మంది గమనించవలసిందిగా కోరుచున్నాను.

షేక్ సమీనా కౌసర్
తండ్రి: ఖాజా
డోర్ నెం. 5-7-49, గొల్లగూడెం
మారుతి నగర్, అమలాపురం
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9701153060

CanFinHomes Ltd
(Sponsor: CANARA BANK)
HOME LOANS ♦ DEPOSITS
Translating Dreams into Reality

కెన్ఫిన్ హోమ్స్ లిమిటెడ్
(CIN : L85110KA1987PLC008699)
డి.నెం.11-14-1, ఫస్ట్ ఫ్లోర్, ఎమ్.యు.టవర్స్,
బాలత్రిపుర సుందరి గుడి రోడ్, కాకినాడ, ఆంధ్రప్రదేశ్-533001,
ఫోన్: 0884-2377898, 7625079148, ఇ-మెయిల్: kakinada@canfinhomes.com

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు (నెం.54 ఆఫ్ 2002)

దిగువ వారికి,

1. **శ్రీ పొన్నమండ రామ కృష్ణ (దరఖాస్తుదారు),** డి.నెం.70-7-3/జి, గ్రౌండ్ ఫ్లోర్, సిద్ధార్థ నగర్, రమణయ్యపేట గ్రామం, కాకినాడ రూరల్, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533005.
2. **శ్రీమతి పొన్నమండ అనిత లక్ష్మి (సహ-ఋణగ్రహీత),** డి.నెం.70-7-3/జి, గ్రౌండ్ ఫ్లోర్, సిద్ధార్థ నగర్, రమణయ్యపేట గ్రామం, కాకినాడ రూరల్, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533005.
3. **శ్రీ నందికొల్ల శ్యామ రాజు (హామీదారు),** డి.నెం.70-19-106/13, జయప్రకాష్ నగర్, గోదారిగుంట, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533003.

మీలో నెం.1 & 2 వారు ఈ దిగువ ఉదహరించిన ఆస్తులను తనఖా ఉంచి మా **కాకినాడ బ్రాంచి** నుండి హౌసింగ్ లోన్ సౌకర్యాన్ని పొందియున్నారు. సదరు ఋణఖాతాలో **తేది. 01.12.2023 నాటికి రూ. 20,50,465/- (అక్షరాల ఇరవై లక్షల యాభై వేల నాలుగు వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే)** + వడ్డీతో మరియు సదరు బకాయి మొత్తంపై అంగీకరించిన కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ + ఇతర ఖర్చులు మరియు బ్యాంకు ఛార్జీలకు మీరు **కెన్ఫిన్ హోమ్స్ లిమిటెడ్** కు బకాయి ఉన్నారు.

తనఖా ఆస్తి వివరములు

ప్రస్తుతం కాకినాడ జిల్లా, మునుపటి తూర్పు గోదావరి జిల్లా, సర్పవరం సబ్-రిజిస్ట్రీ, కాకినాడ రూరల్, రమణయ్యపేట గ్రామం & గ్రామ పంచాయితీ, సిద్ధార్థ నగర్, ఆర్ఎస్ నెం. 127/2, ఎల్పి నెం.230/62లో మొత్తం 122.41 చ॥గ॥లు లేదా 102.35 చ॥మీ॥లు స్థలం నందు 26.51 చ॥గ॥లు లేదా 22.16 చ॥మీ॥లు అవిభాజ్యమైన మరియు అనిర్దేశ్యపు వాటా కలిగి, బిల్టప్ ఏరియా 580 చ॥అ॥లు నందు అన్ని ఈజుమెంటరీ హక్కులతో సహా ఉన్న గ్రౌండ్ ఫ్లోర్, డి.నెం.70-7-3/జితో ఉన్న రెసిడెన్సియల్ ఫ్లాట్ యావత్తు ఆస్తి హద్దులు: **స్థలం హద్దులు : తూర్పు** : వితనాల విజయ కుమారి గారికి చెందిన ఆస్తి, **దక్షిణం** : 50 అడుగుల వెడల్పు గల రోడ్, **పడమర** : శ్రీ కె. మురళి మనోహర్ మరియు కె. రామ మూర్తి గార్లకు చెందిన ఆస్తి, **ఉత్తరం** : ఇతరుల స్థలం.

రెసిడెన్సియల్ గ్రౌండ్ ఫ్లోర్ నకు హద్దులు : తూర్పు : మెట్లు & గ్రౌండ్ పార్కింగ్, **దక్షిణం** : బహిరంగ స్థలం, **పడమర** : బహిరంగ స్థలం, **ఉత్తరం** : బహిరంగ స్థలం.

సర్ఫేసి చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు రిజిష్టర్డ్ పోస్ట్ ద్వారా నెం. 1 & 2 లకు పంపబడినది, సదరు నోటీసు మీచే స్వీకరింపబడక మాకు తిరిగి వచ్చినది. కావున సదరు పై చట్టం నందు నిబంధనల ప్రకారం ఈ చెప్పబడిన ఋణగ్రహీత(లు) యొక్క చివరగా తెలిసిన చిరునామాల ఆవరణలకు ఈ నోటీసులు అతికించుటకు ఈ దిగువ సంతకందారునిచే తగు ఆదేశములు జారీ చేయటమైనది. అందువలన ఈ పత్రికా ప్రచురణ చేయవలసి వచ్చినది. ఋణము మంజూరు చేయు నియమములు మరియు నిబంధనలు పాటించుటలో మీరు విఫలమైనందున మీ ఋణఖాతా **తేది. 29-11-2023 నాడు నిరర్థక ఆస్తిగా** ఎన్.హెచ్.బి వారి మార్గనిర్దేశ్యముల ప్రకారం వర్గీకరించబడినది. కావున పైన చెప్పిన బకాయి మొత్తములను మరియు **తేది. 01.12.2023** నాటి నుండి వడ్డీతో కలిపి, ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలో తిరిగి చెల్లింపు చేయవలసినదిగా మిమ్ములను కోరడమైనది. అట్లు మీరు విఫలమైన ఎడల, ఈ దిగువ సంతకందారునిచే సర్ఫేసి చట్టం క్రింద పైన చెప్పిన హామీ ఆస్తి పై తగు చర్యలు తీసికొనుట ఆవశ్యకమగును. తదుపరి పై సదరు చట్టం యొక్క సెక్షన్ 13 నందలి సబ్-సెక్షను (8) తో గల ప్రొవిజన్స్ ప్రకారం ఋణగ్రహీత(లు) హామీదారులు తమ సెక్యూర్డ్ ఎసెట్స్ విమోచన కొరకు లభించు కాలపరిమితిని పరిశీలించవలసినదిగా కోరడమైనది.

తేది : 18.12.2023
ప్రదేశం : కాకినాడ

సం/- అధీకృత అధికారి
కెన్ఫిన్ హోమ్స్ లిమిటెడ్

మహారాజశ్రీ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మరియు 2వ అదనపు జుడీషియల్ 1వ క్లాసు మేజిస్ట్రేట్, కొవ్వూరు వారి కోర్టులో
O.S. No. 60/2023

1. శ్రీ కారుపాటి సాయి ధనకుమార్ -వాది
Vs
1. శ్రీమతి కొప్పుల శ్రావని -ప్రతివాది

వాది పై నంబరు దావా ప్రతివాదిపై దావా షెడ్యూలు దాఖలా ఆస్తి స్వాధీనం కొరకు ప్రతివాదిపై దాఖలు చేయటమైనది. ప్రతివాదికి పై నెంబరు దావాలో ఎన్ని పర్యాయములు కోర్టు వారి ద్వారా మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా నోటీసులు పంపుతున్నప్పటికీ అందలి విషయములు తెలుసుకుని ఏదో కారణం చెప్పి కావాలని నోటీసులు తీసుకొనకుండా బుద్ధిపూర్వకముగా కాలయాపన చేయుచున్నారు. కనుక శ్రీ కోర్టు వారు ప్రతివాదిపై అమలు జరగవలసిన నోటీసులు పేపర్ ప్రకటన ద్వారా తెలియచేయుటకు వాదికి అనుమతి జారీ చేసినారు. కనుక ప్రతివాది పై నంబరు O.S. No. 60/2023 దావాలో వ్యక్తిగతంగా గాని, న్యాయవాది ద్వారా గాని **ది. 24-01-2024వ సంవత్సరం తేదీన ఉదయం 10.30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట హాజరై అభ్యంతరములు ఏమైనా వున్న యెడల తెలియచేయవలెనని, లేని ఎడల ప్రతివాదిపై పరోక్షముగా తదుపరి చర్యలు శ్రీ కోర్టు వారు జరిపించవలసి ఉండునని ఇందుమూలముగా ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయడమైనది.

దావా షెడ్యూలు ఆస్తి

పశ్చిమగోదావరి జిల్లా, కొవ్వూరు మండలం, శ్రీ కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో చేరిన ఇసుకపట్ల పంగిడి పంచాయితీ ఏరియాలోని ఇసుకపట్ల పంగిడి గ్రామం తాలూకా జిరాయితీ మెరక రివిజన్ సర్వే నెం. 146/2డి రు య. 2-13ట్లు భూమిలో తూర్పు వైపు య. 1-20ట్లు భూమిలో తూర్పు వైపు య. 1-00 ట్లు భూమికి డివిజన్ ప్రకారం రివిజన్ సర్వే నెం. 146/2డి2 రు దాఖలా య. 1-00 ట్లు లేక చ॥గ॥ 4840లు భూమికి హద్దులు.

తూర్పు: తుమ్మల సురేష్రెడ్డి గారి భూమి.
దక్షిణం: వీరమళ్ళ వెంకట్రావు, కోమటి కృష్ణ గార్ల భూమి.
పడమర: పరిమి హరిచరణ్ గారి భూమి.
ఉత్తరం: తోట కన్నారావు గారి భూమి.

By Order dt. 15-12-2023

నిమ్మగడ్డ పుల్లారావు, న్యాయవాది
కొవ్వూరు, సెల్: 79979 45148

ఘనంగా సుబ్రహ్మణ్యం షష్టి ఉత్సవాలు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో సుబ్రహ్మణ్యం షష్టిని ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుంచే సుబ్రహ్మణ్యస్వామి దేవాలయాలు కిక్కిరిశాయి. **చాగల్లులో** సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారు జాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అధికారి ఎం.బాలకృష్ణ పర్యవేక్షణలో కల్యాణోత్సవాన్ని కొడవటి లక్ష్మణరావు, ఆళ్ల హనుమంతరావు కుటుంబ సభ్యులు నిర్వహించారు. రాత్రి బాణసంచా కాల్చారు. **ఉండ్రాజవరంలో** సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎంఎల్ఎ జిశ్రీనివాస్నాయుడు, సుమలత దంపతులు పాల్గొన్నారు. వేద పండితులు పూర్ణకుంభాలతో వారికి స్వాగతం పలికారు. డొక్కా సీతమ్మ జ్ఞాపకార్థం జనసేన ఉండ్రాజవరం మండల పార్టీ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. **రాజానగరంలో** షష్టి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థం నిర్వహించారు. ఎంఎల్ఎ జక్కంపూడి రాజా, టిడిపి, జనసేన పార్టీ నాయకులు, అధికారులు తదితర దర్శించుకున్నారు.

అన్నదానం చేస్తున్న ఎంఎల్ఎ శ్రీనివాస్నాయుడు దంపతులు

ప్రకటన



కీ॥శే॥ కొల్లి రామాయమ్మ (లేటు)

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం మండలం, అన్నంపల్లి పంచాయతి, చింతపల్లి లంక గ్రామ కాపురస్తురాలు కొల్లి రామాయమ్మ, భర్త: నారాయణమూర్తి (లేటు) వారి కోడలు కొల్లి లక్ష్మి, భర్త: వెంకటేశ్వరరావు (లేటు) వ్రాయించి ఇచ్చిన ప్రకటన.

నా అత్తమ్మ కొల్లి రామాయమ్మ చింతపల్లి లంక గ్రామంలో మా ఇంటి వద్ద ది. 11-5-2002 సం॥లో మరణించారు. వీరి మరణం నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు: కొల్లి లక్ష్మి
భర్త: నారాయణమూర్తి (లేటు), డోర్ నెం. 4-157, చింతపల్లి లంక, అన్నంపల్లి, ముమ్మిడివరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, సెల్: 95025 12888